41)	Vanguri Ramakrishna, Vanguri Ratna Kumari,	Flat-Door no.6-116,Vanguri Ramakrishna SeCo,Residential Ground Floor baering Near Door no.6-116, Sy.No.1322/2, Ward No.6, Deavarapalli Village & Grama Panchaythi, Deavarapalli Mandal, East Godavari District. 533223.,East Godavari,Andhra Pradesh,534313.,Bounded By:East-37.6ft plot61,West-44.6ft 40ft road,North-48ft plot59,South-49ft others site.	12,99,862
42)	Vankara Appalaraju, Vankara Venkata Rao, Vankara Chandramani,	House-Door No:26-96,Vankara _LAP,Door No:26-96,S.No:110/1 kasimota gramakantham S.No:110/1,west side of housing colony, Kasimkota village, Kasimkota Gramapanchayithi, Visakhapatnam, Andhra Pradesh,531031.,Bounded By: East-Panchaythi CC road, West-Compound wall of this property and there after vacant site of Vacant site Kundrapu Parvathi, North-Compound wall of this property and there after house of Gubbala Maheswarii, South-Compound wall of this property and there after others vacant Site.	15,16,392
43)	Yalala Maheshwar Reddy, Kaveri Yalala,	Flat-1-69/2/76,Yalala- resale,New House No. 1-69/2/76, Old H.no.14-36, Plot no.42, Sy. No.60, Teachers colony, Chevella village and Gram panchayat, Chevella Mandal, Ranga Reddy district, Hyderabad, Telangana,501503., Bounded By: East-Land of G Venkat reddy, West-25ft wide road, North-Open plot, South-Plot no.43.	21,26,732

You are hereby called upon to pay **Home First Finance Company India Limited** within the period of 60 days fro5196 (Old), New Municipal No.17-2-180, admeasuring 300 Sq.yds., situated at Chawani Nadi Ali Baig Hyderabad Telangana 500023m the date of publication of this Notice the aforesaid amount with interest and cost failing which **Home First Finance Company India Limited** will take necessary action under the Provisions of the said Act against all or any one or more of the secured assets including taking possession of secured assets of the borrowers, mortgagors and the guarantors. The power available to the **Home First Finance Company India Limited** under the said act include (1) Power to take possession of the secured assets of the borrowers/guarantors including the rights to transfer by way of lease, assignment of sale for releasing secured assets (2) Take over management of the secured assets including rights to transfer by ways of lease, assignment or sale and realize the secured assets and any transfer as of secured assets by **Home First Finance Company India Limited** shall vest in all the rights and relation to the secured assets transferred as it the transfer has been made by you.In terms of the Provisions of the Section 13(13) of the said act, you are hereby prohibited from transferring, either by way of sale, lease or otherwise (other than in the normal course of your business), any of the secured assets as referred to above and hypothecated/mortgaged to the **Home First Finance Company India Limited** without prior consent of the **Home First Finance Company India Limited.**

Place: Andhra Pradesh,Telangana
Date: 06-11-2026

Signed by: AUTHORISED OFFICER,
Home First Finance Company India Limited



ఆత్మగౌరవ భవనాలపై సర్కార్ పెత్తనం ఏమిటి?

• జీవో 14 భావ ప్రకటన స్వేచ్ఛకు విఘాతం
• మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నేతలు

హైదరాబాద్,ఆంధ్రప్రభ: తరతరాలుగా అణచివేతకు గురై అభివృద్ధికి దూరమైన బీసీల సంక్షేమంకోసం నాటి సీఎం కేసీఆర్ నిర్మించిన ఆత్మ గౌరవ భవ నా లపై సీఎం రేవంత్ రెడ్డి పెత్తనం ఏమిటని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ ప్రశ్నించారు. శతాబ్దాలుగా అణచివేతకు గురై, అవమానాలు ఎదుర్కొని, సమా జంలో బానిసలుగా పడి ఉన్న బహుజన సమాజానికి కేసీఆర్ వేల కోట్ల విలు వైన భూములు, రూ. 9,500 కోట్ల నిధులు కేటాయించి ఇది మీ ఆత్మగౌరవం, ఇది మీ అస్తిత్వం, రాజ్యంలో మీ వాటా అని ప్రకటించారని శ్రవణ్ గుర్తుచేశారు. రేవం త్ రెడ్డి ప్రభుత్వం ఆ భవనాలపై పెత్తనం చెలాయిస్తూ కుల సంఘాలను కాపలా దారులుగా మార్చాలని ప్రయత్నిస్తున్నదని మండిపడ్డారు. తెలంగాణ శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, మాజీ మంత్రి గంగుల కమలాకర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద్ లతో గురువారం తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దాసోజు మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 14పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ జీఓ ప్రతులను చించి వేశారు. బీసీల గొంతు కోసే కత్తి రేవంత్‌ది అయితే... కోసేది మంత్రి పొన్నం ప్రభా కర్ అని దుయ్యబట్టారు. ఏ కుల సంఘంతోనూ, ఏ బీసీ ప్రజా ప్రతినిధులతోనూ సంప్రదింపులు జరపకుండా, అధ్యయనం లేకుండా నెల రోజుల వ్యవధిలోనే బీసీ ఆత్మగౌరవభవనాలకు వ్యతిరేకంగా ప్రభుత్వం జీఓ లు తెచ్చిందని విచారం వ్యక్తం చేశారు. జీఓ 14 భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 19, 21 లతో పాటు సుప్రీంకోర్టు తీర్పులకు పూర్తిగా విరుద్ధమని స్పష్టం చేశారు. భవనాల్లో ప్రభుత్వ వ్యతిరేక సమావేశాలు పెట్టుకోవద్దని చెప్పడం రాజ్యాంగం కల్పించిన భావప్రకటన స్వేచ్ఛను కాలరాయడమని విచారం వ్యక్తం చేశారు. కనీసం నోటీసు లేకుండా ఏక పక్షంగా కమిటీలను రద్దు చేసే అధికారాన్ని అధికారులకు కట్టబెట్టడం సహజ న్యాయ సూత్రాలకు తిలోదకాలు ఇవ్వడమేనని దాసోజు ఆగ్రహం వ్యక్తం చేశారు.

రియల్ ఎస్టేట్ ఎదగకుండా చేస్తున్న బీఆర్ఎస్

ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్



హై ద రా బాద్ ,ఆం ధ్ర ప్ర భ: తెలంగాణకు రియల్ ఎస్టేట్ వ్యాపారు లు రాకుండా బీఆర్ ఎస్ నేతలు భయ పెడుతున్నారని ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ ఆరోపించారు. జీవీ రావు కంపెనీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెం ట్ కేటీఆర్ చేస్తున్న బ్లాక్ మెయిల్ బెది రింపులకు ఆధారాలు ఉన్నాయని చె ప్పారు. గురువారం సీఎల్పీ మీడియా పాయింట్‌లో ఆయన విలే కరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీతో పాటు కేటీఆర్‌పై తాను చేసే ప్రతి ఆరోపణకు ఆధా రాలున్నాయని, కాదని చెప్పే దమ్ము కేటీఆర్‌కు ఉందా...? అని ప్రశ్నించారు. బీఆర్ ఎస్ చచ్చిపోయి, బీజేపీకి ప్రాణం పోసిందని దీన్నె వరూ కాదనలేరని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో విద్యుత్ కొనుగోళ్ల విష యంలో విచారణ కోసం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కేంద్రానికి లేఖ రాశామని, ఆ విషయం ఎంత వరకు వచ్చిందో.... అందరికీ తెలుసునని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య లోపాయికారి ఒప్పందం ఉన్నందుకే కేసుల విషయంలో సీబీఐ దర్యాప్తుకు కేంద్రం ముందుకు రావడం లేదని బల్మూరి వెంకట్ విమర్శించారు.

ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో 176 భర్తీగాని ఎన్ఆర్ఐ సీట్లు

హైదరాబాద్,ఆంధ్రప్రభ: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రవేట్ మెడికల్ కాలేజీల్లో ఈ ఏడాది ప్రవాస భారతీ(ఎన్ఆర్ఐ)లకు కేటాయించే 300 యంబిబిఎస్ సీట్లలో 176 సీట్లు మిగిలాయి. ప్రతి సంవత్సరం కేటాయిస్తున్న సీట్లలో గతంలో పూర్తిగా సీట్లు భర్తీ అయ్యేవి. ప్రభుత్వం కేటాయించిన 300 సీట్ల లో 124 సీట్లు భర్తీ అయ్యాయి. ఈ సీట్ల భర్తీ వ్యవహారంలో పలు ఫిర్యాదులు వస్తుండడంతో గత ఏడాది 2025 జూలై 21 న మెడికల్ కౌన్సిలింగ్ కమిటీ (ఎంసీసీ) విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఎన్ఆర్ఐ సర్టిఫికెట్ మార్గదర్శకాలు విడుదల చేసిన ప్రవేశం ప్రక్రియ నోటీసు నేపథ్యంలో బినామీ నియామకాలకు బ్రేక్ పడింది. ఎన్ ఆర్ఐ యంబిబిఎస్ సీట్ల భర్తీ విషయంలో కఠినతరమైన నిభందనలు అమల్లోకి రావడంతో ఇక బినామీల ప్రవేశాలకు అడ్డుకట్ట పడింది.

మాజీ డీఎస్పీ భీమ్‌రెడ్డి కేసులో ఐటీ చర్యలు

ఇళ్లు, కార్లు, భూములు అటాచ్

హైదరాబాద్,ఆంధ్రప్రభక్రైంబ్యూరో: ఏసీబీకి పట్టుబడ్డ డీఎస్పీ భీంరెడ్డి కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. నిందితుడు లంచం రూపంలో తీసుకున్న రెండు ఇన్నోవా కార్లు, ఇండ్లు, వ్యవసాయ భూములను ఆదాయపు పన్ను శాఖలోని బినామీ ఆస్తుల నిరోధక విభాగం అధికారులు తాత్కాలికంగా అటాచ్ చేస్తూ ఉత్త ర్వులు జారీ చేశారు. జప్తు చేసిన వాటిలో పటాన్‌చెరు ముత్తంగిలో రెండు ఇండ్లు, మొగుడంపల్లిలో 3.20 ఎకరాల విస్తీర్ణంలో నాలుగు వ్యవసాయ భూములు, ఇన్నో వా క్రిస్టా కారు ఉన్నాయని ప్రభుత్వ విలువ మేరకు రూ.59.4 లక్షలు ఉంటుందని, బహిరంగ మార్కెట్‌లో రూ.4 కోట్ల మేరకు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. భీమ్‌రెడ్డి పటాన్‌చెరు డీఎస్పీగా ఉన్న సమయంలో ముత్తంగిలోని బృం దావన్ గార్డెన్స్‌లో రెండు ఇండ్లను ఉచితంగా ఇంద్రకరణ్ రెడ్డి పేరుతో రిజిష్టర్ చేసి నట్లు ఐటీ అధికారుల విచారణలో తేలింది. ఈ వ్యవహారానికి సంబంధించి జీపీఆర్ హౌసింగ్ డైరెక్టర్ కల్యాణ్ బాబు, మాజీ భీంరెడ్డి సూచన మేరకే ఆస్తుల రిజిస్ట్రేషన్‌కు తన పేరిట రిజిస్ట్రేషన్‌కు అంగీకరించినట్లు ఇంద్రకరణ్‌రెడ్డి విచారణలో వెల్లడిం చాడు. మొగుడంపల్లిలోని నాలుగు వ్యవసాయ భూములను హోంగార్డు లక్ష్మణ్ నాయక్ పేరుతో రిజిస్ట్రేషన్ చేశారు. ఈ భూముల అసలు లబ్ధిదారుల్లో భీంరెడ్డి ఒకరని ఆదాయపు పన్ను శాఖ గుర్తించింది. యాపిల్ ఎంటర్ ప్రైజెస్ యజమాని ఆలూరి సురేష్ ప్రమాదాలకు సంబంధించిన వివాదాల్లో సహకరించినందుకు ప్రతిఫలంగా భీంరెడ్డికి ఇన్నోవా క్రిస్టా కారు ఇచ్చినట్టుగా విచారణలో వెల్లడైందని ఐటీ అధికారులు తెలిపారు.

విభేదాలపై పంచాయితీ.. ఇద్దరూ గైర్హాజరు

• అనారోగ్యం, కేబినెట్ భేటీ కారణాలు తెలిపిన దామోదర్
• రాలేనంటూ సందేశం పంపిన లక్ష్మీకాంతారావు

హైదరాబాద్,ఆంధ్రప్రభ: మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు మధ్య విభేదాలను చక్కదిద్దేందుకు పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ చేపట్టిన ప్రయత్నానికి గురువారం గండిపడింది. ఢిల్లీలో ఇద్దరి మధ్య జరిగి నట్లు చెబుతున్న వాగ్వాదంపై విడివిడిగా మాట్లాడేందుకు సమయాలు నిర్ణయించి నప్పటికీ ఇద్దరూ గాంధీభవన్‌కు రాకపోవడం పార్టీలో చర్చనీయాంశమైంది. ఉదయం 11 గంటలకు దామోదర్, మధ్యాహ్నం రెండు గంటలకు లక్ష్మీకాంతా రావు రావాలని సూచించిన నేపథ్యంలో మహేష్‌గౌడ్ ఉదయమే గాంధీభవన్‌కు చేరుకున్నారు. అయితే ఆరోగ్యం సహకరించడం లేదని, మంత్రిమండలి సమా వేశం కూడా ఉండటంతో కలవలేకపోతున్నానని దామోదర్ ఫోన్‌లో చెప్పినట్లు సమాచారం. కేబినెట్ భేటీ మూడింటికి ఉన్నందున ముందుగా వచ్చి రెండింటి లోపు వెళ్లవచ్చని మహేష్‌గౌడ్ సూచించినప్పటికీ, అనారోగ్య కారణాలతో రాలేనని మంత్రి తెలిపినట్లు తెలిసింది. మరోవైపు లక్ష్మీకాంతారావు కూడా తాను రాలేనం టూ పీసీసీ అధ్యక్షుడికి సందేశం పంపినట్లు సమాచారం.ఇద్దరి గైర్హాజరుతో విభేదా ల పరిష్కారంపై జరగాల్సిన చర్చ పెండింగ్‌లో పడింది.

ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి రూ.88.50 కోట్లు

• నిధులు మంజూరు జీవోలు జారీ • కార్తీక మాసంలోనే భవన నిర్మాణాలు ప్రారంభించాలి • మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్,ఆంధ్రప్రభ: రాష్ట్రంలో బీసీ ఆత్మ గౌరవ భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 38 బీసీ కుల సంఘాల భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆయా కుల సంఘాలకు కేటాయించిన భవన నిర్మాణాలకు సం బంధించి రూ.88.50 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవోలు జారీ చేసింది. ఈ మేరకు గురువా రం మంత్రుల నివాస సముదాయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ వివిధ కులసంఘాల ప్రతినిధులకు ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వుల పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వి హ నుమంతరావు, ఎంపీ సురే ష్ షెట్కర్, బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాలమాయ దేవి, ఓబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, మున్నూరుకాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరా మ్ చక్రవర్తి, ఇతర కార్పొరేషన్ చైర్మన్లు, బీసీ సంఘాల ముఖ్య నేతలు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలు, ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు బీసీ కుల సంఘాల ఆత్మగౌరవ భవన నిర్మాణాలను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. కుల సంఘాలకు కేటాయించిన స్థలాలను నిర్మాణాలకు అనువుగా తీర్చిదిద్దేందుకు సామాజిక అభివృద్ధి కేంద్రా లుగా నిలవాలని ఆకాంక్షించారు. నిధులు మంజూరు చేసినందున కుల సంఘాలు ఎలాంటి జాప్యం చేయ కుండా వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని, కార్తీక మాసంలోనే శంకుస్థాపనలు చేసుకోవాలని కోరారు.

ఏడాదిలోగా పనులు పూర్తి చేయాలని నిర్ణయించి నట్లు తెలిపారు. నిర్మాణాలకు అవసరమైన అనుమతు లను ఇంజనీరింగ్ శాఖ, హెచ్ఎండీఏ సమన్వయంతో కల్పిస్తామని, సింగిల్ విండో విధానంలో అనుమతులు మంజూరు చేసి ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకుంటామని పొన్నం తెలిపారు.

ప్రభుత్వానికి కృతజ్ఞతలు: వీహెచ్, జాజుల శ్రీనివాసగౌడ్

బీసీ కుల సంఘాలన్నీ ఆత్మగౌరవ భవనాలను నిర్మించుకోవాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలో చనను కార్యరూపంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్క రూ కలిసికట్టుగా కృషి చేయాలని ప్రభుత్వ సలహాదారు వి హనుమంతరావు, జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. ఆర్థిక ఇబ్బం దులు ఉన్నప్పటికీ ప్రభుత్వం వెనుకడుగు వేయకుండా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో బీసీ కులసం ఘాలు, సంచార జాతుల ఆత్మగౌరవ భవనాల నిర్మా ణాలకు బడ్జెట్ నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం అభినందనీయమన్నారు.

ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన పద్మశాలి, బోయ సంఘాల నేతలు

గత కొన్ని నెలలుగా పెండింగ్‌లో ఉన్న 38 బీసీ ఆత్మగౌరవ భవనాలకు నిధులు మంజూరు చేయడం పట్ల పలు బీసీ కుల సంఘాలు హర్షం ప్రకటించాయి. కోకాపేట, ఉప్పల్ భగాయత్, బాట సింగారం, షామీర్ పేట ప్రాంతాలలో భవనాల నిర్మాణాలకు 10 గుంటల నుంచి 5 ఎకరాల వరకు భూములు కేటాయించింది. ఈ భూముల్లో భవనాల నిర్మాణానికి ఒకే రోజు రూ. 88.50 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం విశేషం. ఉత్తర్వుల ప్రతులను బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కులసంఘాల నాయకులకు అందజేశారు.

పద్మశాలి ఆత్మగౌరవ భవన నిర్మాణానికి రూ.5 కోట్ల నిధులు మంజూరు చేస్తూ జీవో నంబర్ 24 జారీ చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి తెలంగాణ పద్మశాలి కోఆపరేటివ్ సొసైటీస్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గూడూరి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియజేశారు. అదే విధంగా వాల్మీకి బోయ సామాజిక వర్గ భవనానికి నిధు లు కేటాయించినందుకు వాల్మీకి బోయ కార్పొరేషన్ వైస్ చైర్మన్ బోయ నగేష్ ధన్యవాదాలు తెలియజేశారు. భూమి కేటాయింపుతో పాటు భవన నిర్మాణానికి డబ్బులు కేటాయించడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు.

డిసెంబర్ 20 నుంచి వైంకుర ద్వార దర్శనాలు

ఏర్పాట్లపై టీటీడీ అదనపు ఈవో సమీక్ష



తిరుమల, ఆంధ్రప్రభ ప్రతినిధి: డిసెంబర్ 20 నుంచి 29 వ తేది వరకు శ్రీవారి ఆలయంలో నిర్వ హించనున్న పది రోజుల వైకుంఠ ద్వార దర్శనాలపై గురువారం టీటీడీ అదనపు ఈవో వెంకయ్యచౌదరి సమీక్షా సమావేశం నిర్వహించారు. గతేడాది రికార్డు స్థాయిలో 7.83 లక్షల మంది భక్తులకు దర్శనం కల్పించి అత్యంత విజయవంతంగా నిర్వహించిన ఉత్సాహం తో ఈసారి వైకుంఠ ద్వార దర్శనాలను కూడా విజయ వంతం చేసేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు.

తొలి మూడు రోజులకు ఆన్‌లైన్‌లో ఈ-డిప్ ద్వా రా ఎస్ఎస్‌డి టోకెన్లు కేటాయించాలని, తర్వాత ఏడు రోజులు సర్వదర్శనం అమలు చేయాలని తెలిపారు. డిసెంబర్ 25 వ తేదీ శుక్రవారం రోజున స్వామివారి అభిషేక సేవ సమయంలో కూడా సర్వదర్శనం భక్తుల కు దర్శనం చేసుకునేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. అనంతరం సీవీఎస్‌వో మురళీకృష్ణ మాట్లా డుతూ వైకుంఠ ఏకాదశి పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేపడతామని చెప్పారు. తిరుమలలో పార్కింగ్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో టీటీడీ చీఫ్ ఇంజనీర్ మనోహరం, డిప్యూటీఈవోలు భాస్కర్, రాజేంద్ర, వెంకటేశ్వర్లు, సోమన్నారాయణ, రమాకాంత్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా॥కుసుమకుమారి, గార్డెన్ డిప్యూటి డైరెక్టర్ శ్రీనివాసులు, ఐటి జీఎం వెంకటేశ్వర్లు నాయుడు, ఎస్ఈలు వెంకటేశ్వర్లు, వేణుగోపాల్, వీజీవో సురేంద్ర, క్యాటరింగ్ స్పెషల్ ఆఫీసర్ శాస్త్రి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పేట్రేగిన సైబర్ కేటుగాళ్లు

• సైలెంట్‌గా రూ. 20 కోట్ల సైబర్ రాబరీ
• గంటల వ్యవధిలో ఖాతాలు ఖాళీ
• హైదరాబాద్ కేంద్రంగా అమెరికా వృద్ధులకు టోకరా

హైదరాబాద్,ఆంధ్రప్రభ క్రైంబ్యూరో: హైదరాబాద్ కేంద్రంగా సైబర్ నేరగాళ్లు పేట్రేగిపోతున్నారు. గడచిన 10 రోజుల వ్యవధిలో సైబర్ నిందితులు సైలెంట్‌గా దాదాపు రూ. 20కోట్ల మేరకు కొల్లగొట్టారు. రాయదుర్గంలోని ఒక ప్రముఖ నాన్ -బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ సిస్టమ్‌లని లక్ష్యంగా చేసుకున్న అంతర్రాష్ట్ర సైబర్ నేరగాళ్లు కంపెనీ డిజిటల్ నెట్‌వర్క్‌లోకి చొరబడి కేవలం 87 నిమిషాల వ్యవధిలోనే రూ. 3.34 కోట్ల నిధులను కాజేశారు. సైబర్ కేటుగాళ్లు ఆ సంస్థకు చెందిన బేగంపేట బ్రాంచ్ బ్యాంక్ ఖాతాను లక్ష్యంగా చేసుకుని కంపెనీ అనుమతి లేకుండానే నిధులను విదేశీ, స్వదేశీ నెట్‌వర్క్‌ల ద్వారా మళ్లించారు. కేవలం గంటన్నర సమయంలోనే ఏకంగా 183 విడతల్లో అత్యంత వేగంగా దేశవ్యాప్తంగా ఉన్న 52 వేర్వేరు ఖాతాల్లోకి మొత్తం రూ.3.34 కోట్లను బదిలీ చేశారు. పోలీసుల విచారణలో నిధులన్నీ బెంగ ళూరు, ఢిల్లీ, ముంబయి, ఉత్తరప్రదేశ్ సహా దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లోని బ్యాంకు ఖాతాలకు చేరినట్లు గుర్తించారు. హైదరాబాద్‌లో ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థకు చెందిన రూ.7.80 కోట్లను కేవలం ఆరు గంటల్లోనే కాజేశారు. ఓ ఫైనాన్స్ సంస్థ కార్పొరేట్ బ్యాంకు ఖాతా నుంచి నగదును దోచుకున్న నగదును ఏకంగా 83 బ్యాంకు ఖాతాల్లోకి బదిలీ చేశారు. ఈ నెల ఒకటో తేదీన ఉదయం 10:18 గంటలకు నగదు బదిలీలు ప్రారంభించి ఆదే రోజు సాయంత్రం 4:58 గంటలకు ముగించారు. ఫైనాన్స్ సంస్థ యాజమాన్యం ఫిర్యాదు మేరకు సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు కేసు నమోదు చేసి ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. 83 బ్యాంకు ఖాతాల్లోకి వెళ్లిన నగదుపై అధికారులు విచారిస్తున్నారు. ఆరు గంటల్లోనే రూ.7.80 కోట్ల దోపిడీ చేసిన సైబర్ నేరగాళ్ల కోసం ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు.

ఎల్లలు దాటిన నేరాలు

హైదరాబాద్ కేంద్రంగా సాగుతున్న ఒక అంతర్జాతీయ నకిలీ కాల్ సెంటర్ల ముఠా అమెరికాలోని వృద్ధులను లక్ష్యంగా చేసుకుని నేరాలకు పాల్పడుతూ పోలీసు లకు పట్టుబడ్డారు. తాము అమెరికా ప్రభుత్వ అధికారులమంటూ డార్క్ వెబ్ ద్వారా సేకరించిన డేటాతో వృద్ధులను బెదిరించి, నగదు, బంగారం రూపంలో మొత్తం రూ.261 కోట్లు వసూలు చేశారు. అమెరికాలో సేకరించిన సొమ్మును హాంకాంగ్, దుబాయ్ కంపెనీల ఖాతాలకు మళ్లించి, క్రిప్టోకరెన్సీ, హవాలా, అంగడియా మార్గాల ద్వారా భారత కరెన్సీలోకి మార్చినట్లు అధికారులు కీలక ఆధారాలు సేకరించారు.

తాజాగా రైతు భరోసా పేరిట...

సైబర్ నిందితులు చివరకు రైతులను కూడా వదలడం లేదు. తాజాగా రైతు భరోసా కింద ప్రతి సంవత్సరం ఎకరాకు ఇచ్చే మొత్తాన్ని రూ.12 వేలకు పెంచామని మీ బ్యాంకు ఖాతాలో రూ.7,500 జమయ్యాయని సైబర్ కేటుగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారు. రెండు రోజులుగా ఏకంగా సీఎం రేవంత్ పేరుతో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 2,79,128 మంది రైతులకు సందేశాలు పంపించారు. దీంతో ఖాతాలో డబ్బులు పడ్డాయేమోనని రైతులు వారి ఖాతాలను పదేపదే చెక్ చేసుకున్నారు. సంబంధిత అధికారులను సంప్రదించగా రైతుభరోసాపై ప్రభుత్వం నుంచి తమ కెలాంటి ఆదేశాలు రాలేదని తేల్చిచెప్పడంతో రైతు మిన్నకుండిపోయారు. గతం లోనూ నిజామాబాద్ జిల్లా బీబీపేట మండలంలోని ఓ గ్రామానికి చెందిన వ్యక్తికి ఇటీ వల వాట్సప్ గ్రూపులో పీఎం కిసాన్ యోజన పేరుతో ఓ ఏపీకే ఫైల్ పంపి సైబర్ నిందితులు మోసాలకు పాల్పడ్డారు. సోషల్ మీడియాలో కనిపించే లింక్‌లను, ఏపీకే ఫైల్స్‌ను పొరపాటునా క్లిక్ చేస్తే వ్యక్తిగత సమాచారం అంతా సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లే అవకాశం ఉందని సైబర్ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

నిరుపేద మహిళలే టార్గెట్

• హార్మోనల్ ఇంజక్షన్‌లిచ్చి.. అండాల సేకరణ • పెళ్లి అయినా కానట్లు... భర్త లేకపోయినా ఉన్నట్లు రికార్డులు • 22 ఫెర్టిలిటీ సెంటర్ల సంబంధాలపై ఆరా..!



హైదరాబాద్,ఆంధ్రప్రభక్రైంబ్యూరో: అండాల దందాపై మల్కాజ్‌గిరి పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. ఈ వ్యవ హారంలో మూడు ఫెర్టిలిటీ కేంద్రాల్లో సోదాలు నిర్వహించిన పోలీసులు మొత్తం 22 సెంటర్లతో ఏఆర్టీ కేంద్రాలకు ఉన్న సం బంధాలపై ఆరా తీస్తున్నారు. ముఖ్యంగా మహిళలకు హార్మో నల్ ఇంజక్షన్లు ఇచ్చి అండాలు సేకరించారా? అనే అంశంపై ప్రత్యేకంగా విచారణ చేపడుతున్నారు. ఈ కేసులో స్వాధీనం చేసుకున్న హార్మోనల్ ఇంజెక్షన్లను ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొ రేటరీకి పంపించామని వాటిపై నివేదిక వచ్చిన తర్వాతే బాధిత మహిళలకు ఆ ఇంజెక్షన్లు ఉపయోగించారా? లేదా? అన్నది స్పష్టమవుతుందని పోలీసులు చెబుతున్నారు. ఈ సందర్భం గా సీపీ సుమతి మాట్లాడుతూ అసిస్టెడ్ రీప్రొడక్టివ్ టెక్నాలజీ సెంటర్లు, ఫెర్టిలిటీ సెంటర్ల మధ్య వేర్వేరు బాధ్యతలుంటా యని, ఈ కేసులో ఏఆర్టీ సెంటర్ల ద్వారా బాధిత మహిళలతో సంప్రదింపులు జరిపిన అంశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఎగ్ డొనేషన్ పేరుతో చట్టవిరుద్ధ కార్యకలాపాలు జరిగాయా? నిబంధనలకు విరుద్ధంగా అండాల సేకరణకు పాల్పడ్డారా? అనే కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోందన్నారు. అండాల సేకరణలో కొందరు మహిళలకు పెళ్లి కాకపోయినా వివా హమైనట్లు.. భర్త లేకపోయినా ఉన్నట్లు తప్పుడు వివరాలు చూపించి అండాలను సేకరించినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైందని సీపీ పేర్కొన్నారు. నిరుపేద మహిళలు, యువతు లను లక్ష్యంగా చేసుకుని సాగిన అక్రమ అండాల దందా వెనుక మరికొందరి ప్రమేయం ఉన్నట్లు అనుమానిస్తున్నామని, ఆధారాలు లభించిన వెంటనే వారిపై చర్యలు తీసుంటామని వివరించారు.

ఈ కేసులో నిందితుల వద్ద హార్మోన్ల ఇంజెక్షన్లను స్వాధీనం చేసుకున్నామని, ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్ మేరకు నింది తులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కేసులో సంబంధం ఉన్న వారందరినీ నిందితులుగా పరిగణించలేమని, అనుమా నితుల పాత్రకు సంబంధించి స్పష్టమైన ఆధారాలు లభించిన వెంటనే వారిని నిందితులుగా గుర్తిస్తామని సీపీ వెల్లడించారు.



తెలంగాణను అంతర్జాతీయ క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దుతాం

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

హైదరాబాద్,ఆంధ్రప్రభ: తెలంగాణను అంతర్జాతీయ స్థాయి క్రీడా కేంద్రంగా (స్పోర్ట్స్ హబ్) తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (బీఏటీ) అధ్యక్షుడు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని స్పష్టం చేశారు. గచ్చిబౌలిలోని పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో ఈ నెల 3 నుంచి 8వ తేదీ వరకు బీఏటీ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ ఇండియా ఇంటర్నేషనల్ ఛాలెంజ్-2026 టోర్న మెంట్‌లో గురువారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంత ర్జాతీయ వేదికలపై దేశ, రాష్ట్ర కీర్తిని చాటుతున్న క్రీడాకారులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించడంతోపాటు వారికి అవసరమైన సహకారం అందిస్తామని పేర్కొన్నా రు. రాష్ట్రంలో క్రీడా రంగానికి మరింత ఊతమిచ్చేలా మౌలిక సదుపాయాల కల్పన, క్రీడాకారులకు ప్రోత్సాహం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో పుల్లెల గోపిచందర్ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ ఎమ్మెల్యేకు తప్పిన ప్రమాదం



హై ద రా బా ద్ ,ఆం ధ్ర ప్ర భ క్రైంబ్యూరో: నల్గొండ జిల్లా నకిరే కల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేము ల వీరేశంకు ఒకే రోజు వరుసగా రెండు రోడ్డు ప్రమాదాలు ఎదుర య్యాయి. ఆయన ప్రయాణిస్తు న్న వాహనాలను వేర్వేరు సంద ర్భాల్లో ఇతర వాహనాలు ఢీకొట్ట గా రెండు ప్రమాదాల్లోనూ ఎమ్మె ల్యే సురక్షితంగా బయటపడ టంతో ఆయన అనుచరులు, అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకి వెళితే..చిట్యాల మండలం పెదకాపర్తి గ్రామానికి చెందిన ఓ కార్యకర్త కుటుంబ సభ్యులు మరణించడంతో ఎమ్మెల్యే వేముల వీరేశం వారిని ఇన్నోవా ఫార్చ్యూనర్ వాహనంలో బయలుదేరారు. మార్గమధ్యంలోని కట్టంగూరు మండలం అన్నారం గ్రామం వద్ద విజయ వాడ నుంచి హైదరాబాద్ వెళ్తున్న కియా కారు వేగంగా వచ్చి ఎమ్మెల్యే వాహనాన్ని వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. దీంతో ఎమ్మెల్యే కారు ముందుకు దూసుకెళ్లి పైలట్ వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఎమ్మెల్యే ప్రయాణిస్తున్న వాహనం ముందు, వెనుక భాగాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వెనుక భాగం పూర్తిగా ధ్వంసమైంది.కాగా మొదటి ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడిన ఎమ్మెల్యే మరో వాహనంలో చిట్యాల మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు బయలుదేరగా భువనగిరి వద్ద మరో ప్రమాదం చోటుచేసుకుంది. వరుస ప్రమాదాల నుంచి సురక్షితంగా బయటపడిన ఎమ్మెల్యే మరో వాహనంలో తన పర్యటనను కొనసాగిస్తూ జనగామకు బయలుదేరి వెళ్లారు.

మేడ్చల్ పారిశ్రామికవాడలో అగ్ని ప్రమాదం

హైదరాబాద్,ఆంధ్రప్రభక్రైంబ్యూరో: మేడ్చల్ పారిశ్రామిక ప్రాంతంలోని కెమి కల్ గోడౌన్‌లో గురువారం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. మంటలు క్షణాల్లోనే పరిసర ప్రాంతాలకు వ్యాపించాయి. దట్టమైన పొగతో పాటు భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. గోడౌన్ నుంచి పేలుడు శబ్దాలు వినబడటంతో సమీప కంపెనీల కార్మికులు, స్థానికులు సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీశారు. సమాచారం అందు కున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలంలో సహాయక చర్యలు చేపట్టింది. మంటలను అదుపు చేయడంతో పాటు పరిసర కంపెనీలకు మంటలు పాకకుండా చర్యలు చేపట్టారు. స్థానిక పోలీసులు సైతం పరిసర ప్రాంతాలను ఖాళీ చేయించి, రాకపోకలను నియంత్రించి విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. ప్రమాదానికి గల కారణాలపై ప్రాథమిక విచారణ జరుపుతున్నారు.

లాస్ ఏంజెలెస్ మేయర్‌గా నిత్యా రామన్

లాస్ ఏంజెలెస్: అమెరికాలో భారత సంతతికి చెందిన నిత్యా రామ న్ చరిత్ర సృష్టించారు. లాస్ ఏంజెలెస్ నగర మేయర్ ఎన్నికల్లో ప్రస్తుత మే యర్ కరెన్ బాస్‌ను ఓడించి విజయం సాధించారు. దీంతో అమెరికాలోని రెండో అతిపెద్ద నగరానికి తొలి ఆసి యా-అమెరికన్ మేయర్‌గా ఆమె గుర్తింపు పొందారు. కేరళ మూలాలు న్న 45 ఏళ్ల నిత్యా రామన్ పట్టణ ప్రణాళిక నిపుణురాలు. హార్వర్డ్, ఎం ఐటీల్లో విద్యాభ్యాసం చేశారు. నగ రంలో పెరుగుతున్న నిరుద్యోగం, నిరాశ్రయుల సమస్య, ఇళ్ల అద్దెల భా రం, ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలను ప్రధాన ఎన్నికల అజెండాగా చేసుకున్నారు. కరెన్ బాస్ పాలనలో సంభవించిన పాలిసేడ్స్ కార్చిచ్చు నిర్వహణ, నిరాశ్రయుల సమస్య పరిష్కారంలో వైఫల్యాలను నిత్యా రామన్ తన ప్రచారాస్త్రాలుగా మలుచుకున్నారు.

SAAKETA INVESTMENT SERVICES LIMITED
(CIN L74140TG1992PLC014483)
Regd Off: 3-4-616/1, 2nd Floor, Narayanaguda, Hyd-500 029, TG
Email: saaketa2009@gmail.com
Website: www.saaketa.com
Ph: 040-27568107

ప్రకటన

సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క 47తో చదవబడే రెగ్యులేషన్ 29 ననుసరించి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా 30, సెప్టెంబర్ 2026తో ముగిసిన రెండవ త్రైమాసికం కొరకు కంపెనీ యొక్క ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలు ఇతర విషయాలతో పాటు పరిశీలించుట మరియు ఆమోదించుట కొరకు కంపెనీ డైరెక్టర్ల బోర్డు సమావేశం గురువారం 12వ రోజు నవంబర్, 2026న ఉదయం 11.30 గంటలకు కంపెనీ నమోదిత కార్యాలయం వద్ద జరుగును.

For Saaketa Investment Services Limited
Sd/-
(T. Naveena Chandra)
Managing Director
Din: 00231636
Date : 05.11.2026
Place: Hyderabad

Saven SAVEN TECHNOLOGIES LIMITED
Regd. Office : Unit No. 01-06, First Floor, Level - 1, Block 2, Cyber Pearl, Hi-Tech City, Madhapur, Hyderabad - 500081, Telangana. INDIA, Phone : 040 69010432
CIN:L72200TG1993PLC015737

సెప్టెంబర్ 30, 2026తో ముగిసిన త్రైమాసిక మరియు అర్ధ సంవత్సరం కొరకు ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం

(₹ లక్షలలో)

క్ర. సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.09.2026 ఆడిట్ చేయనివి	ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2026 ఆడిట్ చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.09.2025 ఆడిట్ చేయనివి	ముగిసిన సంవత్సరం 31.03.2026 ఆడిట్ చేసినవి
1	కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం (నికరం)	555.24	1050.35	487.27	2026.24
2	పన్ను తరువాత సాధారణ కార్యకలాపాల నుండి నికర లాభం	102.74	178.09	76.69	342.11
3	మొత్తం సమగ్ర ఆదాయం కాలానికి (లాభం/(నష్టం) కాలానికి (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) చేరి ఉన్నది)	108.04	193.82	83.12	312.41
4	ఈక్విటీ వాటా మూలధనం	–	–	–	108.79
5	గత సంవత్సరం యొక్క బ్యాలెన్స్‌షీట్‌లో చూపిన విధంగా ఇతర ఈక్విటీ	–	–	–	2050.85
6	ప్రతి ఈక్విటీ వాటాకు ఆర్జనలు (ముఖ విలువ రూ.1/- చొప్పున) (వార్షికం కానివి) బేసిక్ మరియు డైల్యూటెడ్ రూ.	0.95	1.64	0.70	3.14

గమనిక : పైన తెల్పినవి సెబీ (లిస్టింగ్ మరియు ఇతర డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీలతో దాఖలు చేయబడిన సెప్టెంబర్ 30, 2026తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక నమూనా యొక్క సారాంశం. సెప్టెంబర్ 30, 2026తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరం కొరకు పూర్తి నమూనా స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్ (www.bseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్ (www.saven.in) పై కూడా అందుబాటులో గలవు.

By Order of the Board
For Saven Technologies Limited
Sd/-
Murty Gudipati
Managing Director & CEO
DIN: 01459606
Place : Hyderabad
Date : 05-11-2026